01ATP01F_01ATP01F.qxd 05-11-2024 PM 10:55 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 06 నవంబర్ 2024 పేజీలు : 04

# ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో మార్పులు

**- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గం**

**- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించను**

**- ఏపి డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడి**



మాట్లాడుతున్న ఏపి డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడి

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులు ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండే విధంగా పోలీసు వ్యవస్థలో ఇంకా మార్పులుతీసుకొస్తున్నామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రశ్న లేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని, అప్పటోల జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహజంచిన ప్రొబిషన్ డిఎస్పీ పాసింగ్ పరేడ్ హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డిజిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణే తమ విధానం అని డిజిపి స్పష్టం చేశారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ నింధితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపిఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపి డిజిపి తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డిజిపి తెలిపారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. .

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇంటికి రాష్ట్ర హోం మంత్రి వి.అనిత

**- ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం పలికిన బండారు శ్రావణీశ్రీ కుటుంబ సభ్యులు**



రాష్ట్ర హోం మంత్రికి స్వాగతం పలుకుతున్న బండారు కుటుంబ సభ్యులు



హోం మంత్రితో నియోజకవర్గ సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

**శింగనమల, నవంబర్ 5 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రొబిషన్ డిఎస్‌పి పాసింగ్ పెరెడ్‌కు హాజరైన హోంమంత్రి వంగల పూడి అనిత ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా వారిని బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేబండారు శ్రావణిశ్రీ హోంమంత్రి వంగలపూడి అనితతో నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్‌లో ఉన్నసమస్యలను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి సానుకూలంగా స్పందించారు. హోం మంత్రితో పాటు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యేసింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు బండారులీలావతి,బండారు రవికుమార్, బండారుకిన్నెర శ్రీ, పసుపుల హనుమంతరెడ్డి, బిసి.బాబు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



తమ గృహానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న బండారు కుటుంబం

# ఘనంగా ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

**- ముఖ్యఅతిథులుగా హాజరైన హోంశాఖ మంత్రి, డిజిపిలు**





మాట్లాడుతున్న హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత , మాట్లాడుతున్న డిజిపి తిరుమలరావు , కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు





పోలీసుల గౌరవందనం స్వీకరిస్తున్న హోంమంత్రి, డిజిపిలు

**అనంతపురం, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమల రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రొబేషనరీ డీఎస్పీల దిశానిర్దేశం చేశారు. తెలిపారు. ఇన్ని రోజులు కష్టపడి తమ కలలు, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి విధుల్లో చేరబోతున్న నూతన డీఎస్పీలందరికీ హృదయకపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసుల ఉదోయగం మిగతా ఉద్యోగాల వంటిది కాదన్నారు. ఇందులో 24 గం టల పాటు విధుల్లో ఉంటారన్నారు. బాధితుల పట్ల సానుభూతి, విధి పట్ల అంకితభావం కలిగి ఉండాలని అన్నారు. పోలీసు శాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖ నిర్వీర్యమయ్యిందన్నారు. ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైన మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రి ఆయా జిల్లాల ఎస్పీలతో మాట్లాడి ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. గంజాయి మత్తులో రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒదిగడుతున్నారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇటీవల విజయవాడలోమ వచ్చిన వరదల్లో కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు రంగంలోకి దిగి బాధిత ప్రజలకు సేవలుఅందించడం అభినందనీయమని అన్నారు.

**ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపు రానిది- డిజిపి తిరుమలరావు :**

ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపురానిదని తిరుమల రావు తెలిపారు. పాసిసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్కమైన ఘట్టమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని సమాజంలో అడుగిగుతున్నారని అన్నారు. కానిస్టేబుల్ నుంచి సిఐల వరకు విధులు నిర్తంచాల్సి ఉందన్నారు. దశల వారీగా నిర్వర్తించే ప్రొబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు అవగతమవుతాయని అన్నారు. చట్టాల పట్ల సమగ్ర అవగాహన కలుగుతుందన్నారు నిష్పక్షపాతంగా నిర్భయంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. మానవ హక్కులను కూడా కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడూ మరువకూడదని అన్నారు. సైబర్ ఫోరెన్సిక్ విషయంలో కొత్త టూల్స్ కొనుగోలు చేసే ప్లానింగ్‌లో ఉన్నామని అన్నారు. పెరుగుతున్న వైట్ కాలర్ క్రైం, ఇన్వెస్ట్మెంట్ ప్రాడ్స్, నార్కోటిక్స్‌ల కట్టడి కోసం మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మానసికంగా వేదనకు గురి చేసే సోషల్ మీడియా క్రైం నియంత్రణకు తగు చర్యలు చేపట్టబోతున్నామని అన్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు హోంమంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, పోలీసు శాంతిభఎద్రతల ఐజిపి సి.హెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డాక్టరు షిమోషి, ఉమ్మడి జిల్లాల ఎస్పీలు జగదీస్, వి.రత్న, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, కాలువ శ్రీనివాసులు, అస్మిత్‌రెడ్డి, శ్రావణి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, నగర మేయరువసీం, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.




ప్రతిభకనబరిచిన డీఎస్పీలకు పతకాలు అందజేస్తున్న హోంమంత్రి, శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ డీఎస్పీలతో హోంమంత్రి, డిజిపిలు

**శాంతిభద్రతలను పరిరక్షించండి- హోంమంత్రి అనిత :**

రాష్ట్ర శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశానిచ్చి కల్పించి ఇందులో భాగస్వామ్యం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక దన్యవాదాలు

# అత్యాచార బాధితులను ఎమ్మెల్యే బాలకృష్ణ పరామర్శించారా

**-మహిళల పక్షపాతి జగన్ -వైసిపి పార్టీ తరుపున రూ.10 లక్షల సాయం -పవన్‌కళ్యాణ్ ఎవరిని ప్రశ్నిస్తున్నావ్ -హోంమంత్రి టైంపాస్ చేస్తోంది-వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్**



మీడియాతో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

**చిలమత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన టేకులోడు నల్లబొమ్మనపల్లి అత్యాచార ఘటన బాధిత మహిళలను ఇప్పటి వరకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కనీసం పరామర్శించేందుకు రాలేదని వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ విమర్శించారు. మంగళవారం అత్యాచార బాధితులకు వైసిపి పార్టీ తరుపున మాజీసిఎం జగన్ ప్రకటించిన 10 లక్షల రూపాయల చెక్కును పురం వైసిపిఇన్‌చార్జ్ దీపిక సమక్షంలో ఆమె బాధితులకు చిలమత్తూరులోని వైసిపి కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తనదైనశైలిలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ బాధితులను పరామర్శించేందుకు ఇంత వరకు రాకపోవటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మహిళలకు రక్షణ కూటమి ప్రభుత్వంలో కరువైందన్నారు. ఈ విషయాన్ని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ తాజాగా చేసిన వ్యాఖ్యలను ముడిపెడుతూ ప్రశ్నించేందుకు వచ్చానన్న పవన్ ఎవరిని ప్రశ్నిస్తున్నావ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే మహిళలపై బాలికలపై చిన్నారులపై లైంగిక, అత్యాచార దాడులు అధికమయ్యాయనిఆవేదనవ్యక్తం చేశారు. ఏపిలో లా అండ్ ఆర్డర్ వుందా లేదా అని ఎద్దేవా చేశారు. పవన్ హోం మినిస్టర్‌పై చేసిన విమర్శలు చూస్తే లా అండ్ ఆర్డర్ లేదని స్పష్టమవుతోందన్నారు. మాజీ సిఎం జగన్‌తో పాటు మాజీ మంత్రులను హోంమంత్రి తిట్టడంతోనే టైంపాస్ చేస్తోందని, మహిళల ప్రాణ రక్షణకు హోంమంత్రి అనిత శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జగన్ ప్రతిష్టాత్మకంగా తెచ్చిన దిశ యాప్‌ను పార్టీలకు అతీతంగా ప్రజల్లోకి ముఖ్యంగా మహిళల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జగన్ మహిళల పక్షపాతి అని మహిళల పట్ల జగన్‌కు గల ప్రేమాభిమానంతోనే బాధితులకు పార్టీ తరుపున ఆర్థిక సాయంతో ఆసరాగా అండగా నిలబడ్డారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, సర్పంచు సంధ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ శవరాజకీయాలు చేస్తోంది

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నదాంట్లో తప్పేముంది - రాష్ట్ర హోం శాఖ మంత్రి సునీత**



మాట్లాడుతున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలోవైఎస్ఆర్‌సిపి శవ రాజకీయాలు చేస్తోందని, ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంచేస్తూ కూటమి ప్రభుత్వాన్ని బదనాము చేసేందుకు యత్నిస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత ఆరోపించారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ క ళ్యాన్ వ్యాఖ్యలలో తప్పేముందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, పోలీస్ ఉన్నతిధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తుంటానన్నారు. పవన్‌కళ్యాణ్‌కు అన్ని విషయాలు తెలుసు కాబట్టి మాట్లాడారని ఆమె వివరణ ఇచ్చారు. డిప్యూటీ సీఎం మాట్లాడిన దానిపై కారణాలు వెతకాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఏ కేసు విషయంలో ఆగ్రహంగా ఉన్నారో నాకు తెలుసు అన్నారు. త్వరలో ఆయనతో మాట్లాడతానని, పిఠాపురం సభలో మాట్లాడిన దానిలో ఇలాంటి రాజకీయం లేదనినాకు తెలుసు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భద్రతకే 12 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు.

అదే డబ్బును శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు కోసం ఖర్చు చేసి ఉండొచ్చు కదా అని ఆమె ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ప్రస్తుతం గ్లోబల్ ప్రచారానికి దిగుతున్నారన్నారు. తిరుపతిలో ప్రస్తుతం జరిగిన సంఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా పూర్తి కాకముందే వైసీపీ నాయకులు హంగామా చేస్తున్నారని ఆమె విమర్శించారు. అక్కడ ఏదో జరిగిపోయిందని అప్పుడే పరామర్శిలు, విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లల రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. శాంతిభద్రతకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# గాడితప్పుతున్న సచివాలయాలు ప్రజలకు అందని సేవలు

**-అధికారుల నిర్లక్ష్యం పనిచేయని ప్రింటర్‌లు,బయోమెట్రిక్‌లు**

బ్రహ్మసముద్రం నవంబర్ 05 ప్రభాతవార్త,


పనిచేయని బయోమెట్రిక్‌లు

ప్రజలకు ఉన్న గ్రామంలో సేవలు అందించాలన్న సచివాలయాలలో ప్రజా సేవలు అందించాలని తలపెట్టిన సచివాలయాలలో ప్రజలకు సేవలు అందడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండంలోని పలు సచివాలయాలలో ప్రజలకు సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు.పడమటి కోడిపల్లి సచివాలయం లో గత 6 నెలలుగా ప్రింటర్ పనిచేయక ప్రజలు 1బి ఇతర సేవలు పొందాలంటే ఇతర సచివాలయాలకువెళ్ళి పనిచేయించుకొంటున్నారు.6 నెలలుగా పనిచేయని ప్రింటర్‌ను బాగుచేయించకుండా సంభందిత అధికాలు నిర్లక్ష్యం వహిస్తున్నారు.నిధులువున్నా ప్రజాసేవలకు అవసరమైన ప్రింటర్‌ను బాగుచేయించకుండా ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నా వున్నాతాదికారులు తమకేమిపట్టనట్టు వ్యవహరించడంపై ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నారు. దీనికితోడు ప్రతినెల యన్‌టిఅర్ సామాజిక ఫెన్షన్ పంపిణీకి సచివాలయ అధికారులు బయోమెట్రిక్‌లు పనిచేయక ఇబ్బందులుపడి ప్రజల దగ్గరవున్న మయోమెట్రిక్‌లతో ఫెన్షన్‌ల పంపిణీ కార్యాక్రమం ముగిస్తున్నారు ఒక్కరోజులో వందశాతం ఫెన్షన్‌ల పంపిణీచేయాలని చెప్పున్న అధికారులకు పనిచేయని బయోమెట్రిక్‌లను బాగుచేయించాలన్నది తెలియదా మండంలోని పలు సచివాలయాలలో అధికారులు విధులకు సరిగా హాజరు కావడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ వ్యవస్థను గాఢిలోపెడతారా వేచిచూడాలి.

# మచ్చు కత్తితో యువకుడిపై దాడి పరిస్థితి విషమం గ్రామంలో పోలీసులు పికెట్

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త:


దాడిలో గాయపడిన యువకుడు వన్నూరుస్వామి

మండలంలోని పాలవాయి గ్రామంలో యువకుడిపై మచ్చు కత్తితో వ్యక్తి దాడి గ్రామంలో పోలీసులు ఫికట్ నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వన్నూరుస్వామి అనే యువకుడు బెంగళూరులో డిగ్రీ చదువుతున్నాడు. దీపావళి పండుగ సందర్భంగా పాలవాయి గ్రామానికి వచ్చాడు. పాలడైరీ దగ్గర సరదాగా కూర్చున్న సందర్భంలో గ్రామంలో జులాయిగా తిరిగే మీసాలప్ప రామాంజినేయులు వచ్చి వీడియో తీయగా ఎందుకు నీవు వీడియో తీస్తున్నావు అని అడిగినందుకు మీసాలప్ప రామాంజినేయులు వన్నూరుస్వామి ఆనే యువకుడిపై మచ్చుకత్తితో రామాంజినేయులు తీవ్రంగా దాడికి పాల్పడినట్లు తెలిపారు. బాధిత వన్నూరుస్వామి తలకు తీవ్రగాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు బంధువులు చెబుతున్నారు. గ్రామస్థులు మూకుమ్మడిగా దాడికి పాల్పడిన రామాంజినేయులు ఇంటిలోకి దూరి వస్తువులను బయటపడేసి నిప్పు పెట్టి, ఇంటిని ధ్వసం చేశారు. పాలవాయి గ్రామంలో పోలీసులు పికెట్ నిర్వహించారు. ఘర్షణ గొడవపై బంధువులు, గ్రామస్థులు పోలీసులు విచారిస్తున్నారు. దాడికి పాల్పడిన మీసాలప్ప రామాంజినేయులు పై పాత కేసులు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

డి.హీరేహాళ్, నవంబర్ 05 ప్రభాతవార్త:


పోలీసులు అరెస్టు చేసిన పేకాట రాయుళ్లు

పేకాట ఆడుతున్న 13మంది పేకాట రాయులను అరెస్టు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డి.హీరేహాళ్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడిచేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు. కళ్యాణదుర్గం డిఎస్పీ ఉత్తర్వుల మేరకు రాయదుర్గం రూరల్ సీఐ సమక్షంలో పేకాట రాయుళ్ల అరెస్టుచూపి పేక ముక్కలతో పాటు రూ.26,100లు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. సీఐ పేకాటరాయులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి పేకాట జోలికి వెళ్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ సందర్భంగా పేకాట, మట్కా, గంజాయి, బెట్టింగ్, బెల్ట్‌షాపులు నిర్వహించే వారి వివరాలు ఇవ్వాలని, అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన చెప్పారు.

# చెంతకు చేరని చౌక బియ్యం

గుమ్మఘట్ట, నవంబర్ 05 ప్రభాతవార్త:


రేషన్ బియ్యంను తీసుకు వెళ్తున్న గ్రామస్తులు

మండల పరిధిలో గోనభావి-గోనభావి కొత్తఊరు(ప్రధానరహదారి)కి సుమారు రెండు లేదా మూడు కిలోమీటర్ల దూరం నుంచి నెల నెల చౌక బియ్యంను లబ్దిదారులు తెచ్చుకుంటున్నారు. కొత్తగా కాలనీ ఏర్పడటంతో ఇక్కడ ఉన్నటువంటి వృద్దులు, వికలాంగులు, చిన్న పిల్లలు ప్రజలందరూ తీవ్రంగా అవస్థలు పడాల్సి వస్తుంది. కొత్త ఊరుకి ఒక చౌక దుకాణం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తమ డిమాండ్లు పరిష్కరించాలని వైద్యాధికారికి వినతిపత్రం అందజేసిన 104 సిబ్బంది

బ్రహ్మసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త


వైద్యాధికారికి వినతిపత్రం అంజదేస్తున్న 104 సిబ్బంది

మండలకేంద్రంలో 104 లో విధులు నిర్వహిస్తున్న సిబ ంది తమ డిమాండ్లను పరిష్కరించాలని కమిటీ పిలుపు మేరకు వైద్యాధికారి డాక్టర్ ఆఫతాబ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. కుటుంబాలను పోషించటం చాలా కష్టతరమవుతోందని వాపోయారు. 103 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంద్వారా కేవలం50వేలు రూపాయలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృథా కుంకుడా చూడాలని 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జిఓ7ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 75 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డిఎస్సీ ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సురెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 పైలెట్ డికె.మల్లికార్జున డిఈఓ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

# జై ఆంజినేయం ప్రసన్నాంజనేయం

డి.హీరేహాళ్, నవంబర్ 05 ప్రభాతవార్త:



జిల్లాలో ప్రసిద్ది చెందిన మురడి ఆంజినేయస్వామి ఆలయంలో భక్తులు కార్తీక మాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో కొలువైయున్న ఆంజినేయస్వామికి ప్రధాన అర్చకులు రామాంజినేయులు ఆధ్వర్యంలో వేకువ జామునే స్వామివారిని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు సుప్రభాతసేవతో స్వామివారి పూజలు ప్రారంభించి స్వామివారికి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలుపంచారు. కార్తీక మాసమును పురస్కరించుకొని భక్తులు స్వామివారికి ప్రధాక్షణలు చేసి, పారాయణం అనంతరం ప్రత్యేక పూజలు చేయించుచి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కార్తీక మాసం పూజల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు, సరిహద్దున ఉన్న కర్ణాటకకు చెందిన బళ్లారి, చెళ్ళికెర, రాంపురం, మొలకాల్మూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త గట్టు శ్రీరాములు మృతి

రాయదుర్గం, నవంబర్ 05 ప్రభాతవార్త:


గట్టు శ్రీరాములు ఫైల్‌ఫోటో

పట్టణంలోని నేసేపేటలో నెలకొని ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయ ధర్మకర్త గట్టు శ్రీరాములు(82)మంగళవారం మృతి చెందారు. బెంగళూరులోని తన మూడవ కుమారుడు సురేష్ వద్ద ఉన్న గట్టు శ్రీరాములు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రెండవ కుమారుడు శ్రీనివాసులు తెలిపారు. ఉపాధ్యాయులుగా పనిచేసి, పదవి విరమణ అనంతరం శ్రీ చౌడేశ్వరీదేవి సేవలో తన సేవలను కొనసాగించిన గట్టు శ్రీరాములు ఆలయ ధర్మకర్తగా మరియు తొగట వీర క్షత్రియ కులస్తుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు ఆలయానికి మరియు భక్తుల సౌకర్యం స్థలం కొనుగోలు విషయంలో తన శక్తివంచన లేకుండా కృషి చేశారు. గట్టు శ్రీరాములు మృతిపట్ల ఆలయ కమిటి అధ్యక్షులు సిరుమాలు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మద్దిలేటి ప్రభాకర్, కార్యదర్శి పురిడి హనుమంతు, కోశాధికారులు మద్దిలేటి సత్యనారాయణ, గుద్దిటి లోకేష్, కమిటి సభ్యులు రంగం రాజు, శివప్ప తదితరులు తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ధర్మకర్త అయిన గట్టు శ్రీరాములు మృతి తమను తీవ్రంగా కలిసి వేసిందని, సంఘానికి పెద్ద లోటు ఏర్పడిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం రాయదుర్గంలో జరిగే అంత్యక్రియలకు తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులందరూ కూడా హాజరుకావాలని కోరారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేయండి

గుంతకల్లు, నవంబర్ 5 ప్రభాతవార్త


ఇఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని దేవాలయ పర్యవేక్షణ, సేవాసమితి ఆధ్వర్యంలో ఆలయ ఇఒ వాణికి మంగళవారం వినతిపత్రం అందచేశారు. దేవాలయానికి ఆదాయం పెరుగుతున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోవడంలేదన్నారు. భక్తులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస చేసేందుకు సరైన వసతిగృహాలు, ఫ్యాన్లు,లైట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో భక్తులకు తిప్పలు తప్పడంలేదన్నారు. దీంతో ఆరుబయట చెత్తకుప్పల మధ్య నిద్రించాల్సి వస్తోందన్నారు. అలాగే దేవాలయంలో అధికారుల అవినీతిని అరికట్టాలనికోరారు. ఆలయ ఇఒగా డిప్యూటికమీషనర్ ర్యాంకువుండే అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధి మాస్టర్‌ప్లాన్ అమలు చేసి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని వారు ఇఒను కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో కన్వీనర్ శ్రీనాథ్‌గౌడ్, కో కన్వీనర్లు కృపాకర్, సోమశేఖర్, భాస్కర్‌రంగయ్య, రామురాయల్, వున్నారు.

# హెల్పర్లకు నియామక ఉత్తర్వులు అందజేత

గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త


నిమాయక ఉత్తర్వులు అందచేస్తున్న దృశ్యం

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడి కేంద్రాల్లో ఖాళీగా వున్న హెల్పర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ మేరకు మంగళవారం సిడిపిఒ వారికి నియామక ఉత్తర్వులను అందచేశారు. గుంతకల్లు మున్సిపాలిటీ అంకాలమ్మగుడి వద్ద వున్న కేంద్రంలో హెల్పర్‌గా ఉష, కసాపురం సెక్టర్‌లోని అమిన్నపల్లిలో హెల్పర్‌గా హసీనాబేగం, గుత్తిఆర్‌ఎస్‌లోని కెపిఎస్ ఫ్యాక్టరీ వద్ద వున్న కేంద్రంలో వనితలకు సిడిపిఒ ఉత్తర్వులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగేశ్వరి పాల్గొన్నారు.

# చురుగ్గా టిడిపి సభ్యత్వ నమోదు

గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త


సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. మంగళవారం బిసి కాలనీలో వార్డు ఇన్‌చార్జ్ రామకృష్ణ, మాబు, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దమ్మగుడి వద్ద పలువురు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. టిడిపి పట్ల అభిమానంతో తాము పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించినట్లు పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త

బుధవారం తలపెట్టనున్న ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, పట్టణ కార్యదర్శి ధను విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న వసతిదీవెన 3,480 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని యూనివర్సిటీల్లో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, మెస్‌చార్జీలు నెలకు 3 వేలు పెంచాలని, డిగ్రీ కళాశాలల్లో మేజర్, మైనర్ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలని, జిఒ నెంబర్ 77ను రద్దు చేసి పిజి చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేయాలన్న డిమాండ్ల సాధనకు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమేష్‌యాదవ్, రాజేష్, చరణ్, సుధాకర్‌యాదవ్, జిలాన్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

# పులమతి విద్యార్థికి కాంస్య పతకం

లేపాక్షి, నవంబర్ 5 ప్రభాతవార్త


విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన స్వీట్ లిఫ్టింగ్ పోటీల్లో పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వతరగతి విద్యార్థి నవదీపక్ కాంస్య పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, పిడి రామాంజినేయులు తెలిపారు. 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు గుంటూరు జిల్లా తెనాలిలో ఈ నెల 2 నుండి 4వతేదీ వరకు జరిగాయి. ఈ పోటీల్లో 102 ప్లస్ కేటగిరి విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నవదీపక్ కాంస్య పతకం సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంస్య పతకం సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కొండూరు విద్యార్థులు ఎంపిక

లేపాక్షి, నవంబర్ 5 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థులో ఉపాధ్యాయులు

అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు లేపాక్షి మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు, పిడి తెలిపారు. అనంతపురం ఆర్డీటి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీల్లో కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దుర్గాప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అండర్-14 బాలికల విభాగంలో లలిత అనే విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. అండర్-14లో మొదటి స్టాండ్ బైగా పరమేష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా అండర్-17 బేస్‌బాల్‌లో నౌషద్, అండర్-14 విభాగంలో లోహిత్, ప్రభాకర్ ఎంపికయ్యారు. నెట్‌బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి నాని అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 8వ తరగతి విద్యార్థిని నవ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి.శివకుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శివకుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

# నేత కార్మికుని వాహనాలకు నిప్పు

**-2 ద్విచక్రవాహనాలు దగ్ధం - రూ.2.65 లక్షల ఆస్తినష్టం**

గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త


కాలి బూడిద అవుతున్న వాహనాలు

పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ప్రాంతంలోని కోళ్లఫారం సుబ్బరాయప్ప ఇంటి ముందు నివాసం వుండే నేతకార్మికుడు బోదగిరి మల్లికార్జునకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు మంగళవారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సంఘటనలో బజాజ్ పల్సర్‌తో పాటు టివిఎస్ సూపర్ ఎక్సెల్ హెవీ డ్యూటీ వాహనాలు దగ్ధం కావడంతో దాదాపు 2.65 లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తను నివాసం వుంటే ఇంటి వెనుకప్రాంతంలో సొంత ద్విచక్రవాహనం కోసంన ఒక షెడ్డు వేసుకున్నానని అందులో వాహనాలను పార్కింగ్ చేశానని మంగళవారం తెల్లవారుజామున ఆ వాహనాలకు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయాయన్నారు. ముఖ్యంగా అక్కడ వేసిన షెడ్డుకు పైన ప్లాస్టిక్ కవర్ కప్పినామని నిప్పు మొదలు షెడ్డుపైకప్పును అంటుకుని అనంతరం వాటి వల్ల కిందికి రాలిన నిప్పుల వల్ల రెండవు ద్విచక్రవాహనాలు పూర్తిగా కాలిపోయాయని, అయితే పైకప్పుకు ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా నిప్పు పెట్టారా లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనేది అంతుపట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై వాస్త విషయాలు పోలీసుల దర్యాప్తులో తేల్సాల్సి వుంది.

# మంత్రి సవితమ్మకు సపోర్ట్‌గా కడపకు గోరంట్ల టిడిపి నేతలు

గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త


కడపకు పయనమైన టిడిపి నేతలు

కడప జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులైన రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మకు సపోర్ట్‌గా గోరంట్ల మండల తెలుగుదేశం నాయకులు కడపకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ, మాజీ సర్పంచు నరేష్, గోల్డ్‌షాప్ యజమాని నిమ్మల్ శ్రీధర్, బెల్లాలచెరువు చంద్ర, మైనార్టీ నాయకులు అజంతుల్లా, వేణు, పసుపులేటి శ్రీనివాసులు, తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కడప ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో కడప జిల్లా ఇన్‌చార్జ్‌గా సవితమ్మ చార్జ్ తీసుకున్న సందర్భంగా గోరంట్ల మండల నాయకులు ఆ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా మంత్రి సవితమ్మ పర్యటించిన నేపథ్యంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాంపురం సర్పంచు శ్రీనివాసులు, మహేంద్ర, శ్రీనా, రమణ, మావటూరు గోపాల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ట్యాక్స్‌లపై ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్ నిర్వహించిన కమీషనర్

గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త


స్పెషల్ డ్రైవ్‌లో కమీషనర్ పాల్గొన్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా మంగళవారం ప్రావర్టీట్యాక్స్, వాటర్‌ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్, వెకెంట్‌ల్యాండ్ ట్యాక్స్ కలెక్షన్ 2024-25 సంవత్సరానికి గాను వార్డుల్లో ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ ట్యాక్స్ కలెక్షన్ వంద శాతం పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు కలెక్షన్‌టీం విధి నిర్వహణలో పాల్గొనాలని సూచించారు. మున్సిపాలిటీ తరుపున వసూలు కావాల్సిన పాత బకాయిలు, ప్రస్తుతం సంవత్సరం పన్నులు వసూలు వేగవంతం చేయాలన్నారు. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ సతీష్, కమలాకర్, ఆర్‌ఐ షెక్షావలి, ట్యాక్స్ కలెక్షన్ నోడల్ ఆఫీసర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యం

**- ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, నవంబర్ 5 ప్రభాతవార్త


పూజ చేసి నీటిని విడుదల చేస్తున్న పరిటాల శ్రీరామ్

నీరు ఉంటేనే అనంతపురం జిల్లా రైతాంగం కానీ, గ్రామాలు కాని ఉంటాయని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అభిప్రాయ పడ్డారు. ధర్మవరం చెరువు పూర్తిస్థాయిలో నిండి మరువ పారుతున్న నేపథ్యంలో ఆయన రావులచెరువు గ్రామానికి నీరు విడుదల చేశారు. ఏడవ మరువ వద్ద గంగపూజ చేసి తూములు ఎత్తి రావుల చెరువుకు నీరు విడుదల చేశారు. దీంతో ఆ ప్రాంత రైతాంగం అంతా పరిటాల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ ఒక పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుత.. ప్రస్తుతం రావుల చెరువుకి నీరు విడుదలచేశామని ఈ మార్గంలో మల్లాకాల్వ, సి.బత్తలపల్లి ప్రాంతాల్లో కూడా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు మరోసారి డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు సబ్సిడితో అందిస్తున్నారని రైతులు, దీనిని సద్వినియోగం చేసుకొని నీటిని ఆదా చేయాలని శ్రీరామ్ సూచించారు.

# అపరిశుభ్రంగా తాడిమర్రిలోని కొన్ని వీధులు

తాడిమర్రి, నవంబర్ 5 ప్రభాతవార్త


హై స్కూల్‌కు ఎదురుగా వీధిలో నిలిచి ఉన్న నీరు

మండల కేంద్రమైన తాడిమర్రిలోని జడ్పిహెచ్ ఎస్‌కు ఎదురుగా ఉన్న వీధిలో వర్షపునీరు వృథా నీరు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో నీరు నిలిచి దుర్ఘందంగా ఉంది. ఆ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో మెయిన్ బజారు ఎత్తులో ఉండటం వల్ల నీరు వెళ్లడానికి అనుకూలత లేకపోవడంతో వర్షం వచ్చిన తర్వాత పది రోజులైనా నీరు ఇంకి పోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెంది భయంకరంగా దుర్ఘందం వెదజల్లుతోందన్నారు. గతంలో నిర్మించిన సైడు కాలువ రోడ్డు నిర్మాణ పనుల వల్ల ఆ కాలువ కాస్త రోడ్డులోనే కలిసి పోయింది. దీంతో లోతట్టు ప్రాంతంలో నీరు వెళ్లలేక పోతున్నాయి. రోడ్డును హైట్ చేసినీరు నిల్వ కుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అలాగే గ్రామంలోని కొన్ని సిమెంట్ రోడ్లు, కంకర తేలి పాదచారులకు నడవడానికి తీవ్ర అసౌకర్యంగా తయారైంది. ముఖ్యంగా ఎలిమెంటరీ పాఠశాలకు వెళ్లే రోడ్డు, మసీదు రోడ్డు, కస్తూర్బా పాఠశాలకు వెళ్లేరోడ్డుమరీ అధ్వానంగా తయారయ్యాయి. వీటి స్థానంలో కొత్తసిమెంట్ రోడ్లు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే మరువపల్లి రోడ్డు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ నిధులు మంజూరు చేసి తాడిమర్రి అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. తాడిమర్రిమెయిన్ బజార్‌లో రోడ్డుకు ఇరువైపులా సైడు కాలువలు నిరి ్మంచాలని కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి హై స్కూల్ వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు మాత్రమే మ ఆర్కెట్‌లో గిరాకీ

**- రైతు క్షేత్ర దినోత్సవ వేడుకల్లో రైతులకు సూచించిన వ్యవసాయ అధికారులు**

ధర్మవరం రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మంగళవారం ఆకుతోటపల్లి ధర్మపురి గ్రామాల్లో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిసిడి సహకార మిత్ర సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని గతనాలుగు నెలల నుంచి రైతు పొలంబడుల ద్వారా నేర్చుకున్న అంశాలను కార్యక్రమంలో పాల్గొన్న రైతులతోనే పంచుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతు సంఘం ద్వారా సంస్థ వారు ఇచ్చిన సలహాలు సేంద్రీయ ఎరువులు వివిధ రకాల పంటలను వేసి దిగుబడి గత సంవత్సరం కన్నా 7000 రూపాయలు ఖర్చు తగ్గించడం అయినదని తెలిపారు. అలాగే దిగుబడి కూడా ఎకరాకు 27 బస్తాలు వచ్చినట్లు ఈ పద్ధతులు పాటించిన రైతులు తెలపడం జరిగిందన్నారు. అనంతరం ఏడిఏ ఎంఏఓలు మాట్లాడుతూ.. పంటలకు సంబంధజంచిన సలహాలు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో ఉన్న గిరాకీ అధిక ధర గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిడి సిబ్బంది, ప్రాజెక్టు మేనేజర్ నాగరాజు, టియల్ రవి, నారాయణస్వామి, ఎఫ్‌ఓఐఎస్ పాల్గొనడంతోపాటు రాబోవు రబి సీజన్లలో సేంద్రీయ వ్యవసాయం కూడా చేస్తున్నట్లు ఉత్సాహంగా ఉన్న రైతులకు ముందుగా రావాలని వారు తెలియజేశారు.

# యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవం మహాసభలను విజయవంతం చేయండి

మడకశిర టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త


యుటిఎఫ్ జిల్లా మహాసభ పోస్టర్లను విడుదల చేసిన యుటిఎఫ్ నాయకులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొళ్ల పట్టణంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రొళ్ల మండల అధ్యక్షులు అనిల్‌కుమార్, కోశాధికారి అనిల్‌కుమార్ జడ్పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. సత్యసాయి జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు భూతన్న ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. 10వ తేది ఆదివారం కదిరి పట్టణంలో నిర్వహించే జిల్లా మహా సభలను విజయవంతం చేయానలి కోరుతూ, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు ఎంతో ఆశతో తెచ్చుకున్న నూతన ప్రభుత్వం ఉద్యోగుల కోరికలను మన్నించి పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, బకాయి పడ్డ డిఏపిఎఫ్, ఏపి జిఎల్‌ఐసి మొత్తాలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల ఏపిఏఆర్ నెంబర్ జెనరేట్‌లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండల యుటిఎఫ్ నాయకులు శ్రీకాంత్, రమేష్‌బాబు, ఖాదర్‌వలి, రవీందర్‌రెడ్డి, స్వరూపారాణి, రోహిణి, నాగలక్ష్మి, గంగాదేవి, చిన్నప్పయ్య, నరేంద్ర, రామాంజినేయులు, వినోద్, ముస్కర్, నాగరూప, శోభారాణి, ప్రియాంక పాల్గొన్నారు.

# నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు అధికారులు ఒకప్రకటన ద్వారా తెలిపారు. సర్వ సభ్య సమావేశానికి ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనానికి హాజరు కావాలని కావున అందరు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు,జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు,మండల స్థాయి అధికారులు హాజరు కావాలని లేని పక్షంలో కలెక్టర్‌కు నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు.

# పత్తిపంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

పామిడి, నవంబర్ 5 ప్రభాతవార్త

వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరాముడు, ఏఆర్ఎస్ శాస్త్ర వేత్త డాక్టర్ లక్ష్మణ్ మంగళశారం మండల పరిధిలోని గజరాంపల్లి పత్తిపంట పొలాలను పరిశీలించారు. పత్తిపంట పొలాల్లో గులాబీరంగు పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ వరుసకు వరుసకు మధ్య 90 సెంటీమీటర్ల దూరం మొక్కకు మొక్కకు మధ్య 30 సెంటీమీటర్ల దూరం ఉండేలా చూసుకోవా లన్నారు. సిసిఐ వారు పత్తిని క ఒనుగోలు చేస్తున్నారని తెలియ జేస్తూ ధర రూ.7521గా ప్రభుత్వం నిర్ణయించటం జరిగిందని ఈ నెల 15 వ తేదిలోపు రైతులు ఆన్‌లైన్‌లోపత్తిని నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని కత్రిమల, పాళ్యం, పాళ్యంతండా, అప్పాజీపేట, గ్రామాల్లో పొలం పిలుస్తోంది. వరిలో విత్తనోత్పత్తికార్యక్రమాన్ని నిర్వహి ంచారు. వరి పైరుకు ఆశించు చీడపీడల నివారణ, ఉత్తికోడు బ్లాస్ట్ నివారణ పై అవగాహన కల్పించారు. వరిలో కాలి బాటల ద్వారా సుడిదోమను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, డిఆర్‌సి ఏడిఏ శైలజా, శాస్త్ర వేత్త డాక్టర్ భార్గవి, ఎఫ్టిసి ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు శ్రీనివాస్, ప్రసాద్, విహెచ్ఏ సాయిప్రసన్న, ఎంపిఈఓలు రాధ, రామాంజి నేయులు, రైతులు హనుమంతరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రాముడు నాయక్, పరమేశ్వరప్ప, రామాంజినేయులు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గజరాంపల్లిలో పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



పాళ్యంలో వరిలో విత్తనోత్పత్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

# నేడు శ్రీ చైతన్యలో మెగా రక్తదాన శిబిరం - ఏజిఎం సుబ్బారెడ్డి వెల్లడి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఈ నెల 6న నగరంలో కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజిఎం సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం-ప్రాణదానం అని ప్రస్తుత రోజుల్లో అనుకోని విధంగా రకరకాల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటువంటి ప్రమాదాలలో చాలా మంది ప్రజలు తీవ్ర రక్తస్రావానికి గురవుతూన్నరని, అలాంటి వ్యక్తులకు రక్తదానం చేయడం మనందరం బాధ్యతగా తీసుకుని వారికి కావా ల్సిన రక్తాన్ని అందించడం ద్వారా వారి ప్రాణాలు కాపాడడం వలన వారి కుటుంబంలో సంతోషాన్ని మనం చూడవచ్చునన్నారు. విద్యార్థులకు కావాల్సి నటువంటి విద్యను అందించడంలో శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ ఎప్పుడు ముందుగా ఉంటుందని, అంతేకాకుండా ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలలో కూడా శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ ముందుంటుందని చెప్పడానికి గర్విస్తున్నా మన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన డానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీచైతన్య విద్యా సంస్థల ఉద్యోగులు ఉత్సాహంతో తరలి వస్తున్నారని, అదే విధంగా స్థానికంగా ఉన్నటు వంటి మిత్రులు, శ్రేయోభిలాషులు విశే షంగా పాల్గొని, అనేక మంది అభాగ్యులకు ప్రాణ దాతలు కాగలరిన కోరుకుంటు, ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



ఏజిఎం సుబ్బారెడ్డి

## మత్స్యసంఘం మాజీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ మృతి

శింగనమల, నవంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం మత్స్యసంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. కొద్దిరోజు లుగా అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పలువురు మత్స్యకారులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



వేణుగోపాల్ ఫైల్‌ఫోటో

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/అంబేద్కర్ గురుకులాల విద్యార్థులలోని వివిధ రంగాలలో పిల్లల్ని ప్రోత్సహించడానికి, ఫ్యూచర్ ఆన్ (సైన్స్ ఫెయిర్) క్రీడలు అండ్ ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులోభాగంగా జిల్లా స్థాయి సైన్స్‌ఫశ్రీయిర్‌ను డా.బిఆర్.అంబేద్కర్ గురుకులం, కొర్రపాడులో ఆక్టోబర్ 24న నిర్వహించగా ఉమ్మడి జిల్లాలోని 16 గురుకులాల నుంచి విద్యార్థులు ప్రదర్శించారు. వీరిలో జిల్లా స్థాయి నుంచి జోనల్ స్థాయికి ఎంపిక జరిగిందని ఉమ్మడి జిల్లాల సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా లయాల జిల్లా సమన్వయాధికారి ఏ.ఉదయశ్రీ పేర్కొన్నారు. జోనల్ స్థాయిలో ఎంపికైన వారిని పర్నాలడు జిల్లాలోని ఆర్‌కె.పురంలో ఈ నెల 18 న ఉంచి 19 వరకు జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొంటారన్నారు. జిల్లాకు చెందిన 4 పాఠశాలల నుంచి 12 మంది విద్యార్థులు ఎంపియ్యారని డిసిఓ ఎ.ఉదయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వారికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులకు, సైన్స్ ఫెయిర్ పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు జిల్లా సమన్వయాధికారి (డిసిఓ) ఎ.ఉదయశ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరీక్ష ఫీజులు చెల్లించండి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని యాజమాన్యముల గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మార్చి/ఏప్రిల్-2025లో జరగబోవు పదవ తరగతి ఓఎస్ఎస్‌సి, ఎస్ఎస్‌సి వొకేషనల్ పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్, పరీక్ష తప్పిన విద్యార్థులు పరీక్ష రుసుము చెల్లించు తేదిని పొడిగించడమైంది. కావున ప్రధానోపాధ్యాయులు రుసుము లేకుండా 10వ తరగతి ఫీజును ఈ నెల 18లోపు చెల్లించాలని 50 రూపాయల రుసుముతో 19 నుంచి 25వరకు, 200 రుసుముతో 26 నుంచి 3 వరకు, 500 రుసుముతో 4 నుంచి 10 వరకు చెల్లించాలన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### కార్మికులకు తెలియజేసిన పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా

అనంతపురం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని వీధులు ప్రతిరోజు శుభ్రం చేస్తు పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్మికులకు కార్య దర్శియు. హిదయతుల్లా తెలియజేశారు. మంగళవారం రుద్రంపేట పంచాయితీలో చెత్త ను ఆయన దగ్గర ఉండి కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్ ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి,పరిస రాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుందన్నారు.



చెత్తను శుభ్రం చేయిస్తున్న యు.హిదయతుల్లా

## గ్రామ పంచాయితీలాలో గ్రామ నిర్వహణ

### రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్

అనంతపురం రూరల్,నవంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలో బుధవారం గ్రామ సభలు నిర్వహించ డం జరుగుతుందని రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహ త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూరల్ మండలంను తీవ్రమైన కరువు మండలంగా ప్రకటించినందున 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్త పనులు ఎంపిక చేయటం కోసం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలో ఒకేరోజున గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందని కావున ఈ సభలకు సర్పంచులు,ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ప్రజలందరు హాజరూ కావాలని ఆయన కోరారు.



ఎంపిడిఓ దివాకర్

## కక్కలపల్లిలో గ్రామ పంచాయితీలో గ్రామ నిర్వహణ

### పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,నవంబర్05ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని కక్కలపల్లి గ్రామ పంచాయితీలో బుధ వారం ఉదయం 11 గంటలకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుం దని పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూరల్ మండలంను తీవ్రమైన కరువు మండలంగా ప్రకటిం చినందున 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్త పనులు ఎంపిక చేయటం గ్రామ పంచాయితీలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని కావున ఈ సభకు సర్పంచు,ఎంపి టిసి,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలందరు హాజరూ కావాలని ఆయన కోరారు.



యు.హిదయతుల్లా

# పీర్ల చావిడికి విరాళం అందించిన ఆలూరు సాంబశివారెడ్డి



విరాళం అందజేస్తున్న ఆలూరుసాంబ శివారెడ్డి

శింగనమల, నవంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని సి.బండమీద పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పీర్ల చావిడికి మంగళవారం జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి 50వేలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతపురం ఆర్డిఓగా బాధ్యతలు తీసుకున్న కేశవనాయుడు

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఆర్‌డిఓగా కేశవనా యుడు మంగళవారం బాధ్యతలు స్వీక రించారు. చాలా కాలం క్రితమే జిల్లాకు బదిలీ అయినప్పటికీ జాయిన్ కాకుండా సెలవుల్లో ఉండి పోయారు. ఆర్డిఓ బా ధ్యతలు చేపట్టడంతో సస్పెన్స్ వీడింది. ఈ సందర్భంగా అనంతపురం నివాస ంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేశారు.



పరిటాల సునీతకు బొకేను అంద జేస్తున్న ఆర్‌డిఓ కేశవనాయుడు

## సాయి నర్సింగ్ కాలేజీలో చైల్డ్‌రైట్స్ అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

నూరు రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సాయి నర్సింగ్ కాలేజీ చైల్డ్ రైట్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ పిడి డా.శ్రీదేవి హాజరు కావడం జరిగింది. చిన్న వయస్సులో పెళ్లి చేసుకూడదని పెళ్లి చేసుకోవడానికి వయస్సు అమ్మాయిలకి 18 సంవత్సరములు అబ్బాయికి 21 సంవత్సరంలో ఉండాలన్నారు. అదే విధంగా డిఎల్ఎస్ కోర్టు నుంచి ఇటుకనల్లప్ప, డిస్టిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ్ జైజై ఆక్ట్ గురించి వివరించారు. అదే విధంగా ఓఎస్సీ శాంతమణి, ఓపిసి సేవలను గురించి వివరించారు. డివిఆర్ నుంచి నర్మదా, డివిఆర్‌కు సంబంధించి ఏ విధమైనటువంటి ఆడవాళ్ల మీద హింస జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ వెంకట్‌కుమార్, ఔట్రీచ్ వర్కర్ రమాదేవి పాల్గొనడం జరిగింది.

## కందుకూరులో గ్రామ పంచాయితీలో గ్రామ నిర్వహణ

### పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున.

అనంతపురం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం లోని కందుకూరు గ్రామ పం చాయితీలో బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పంచాయితీ కారదర్శి మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూరల్ మండలంను తీవ్రమైన కరువు మండలంగా ప్రకటించి నందున 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్త పనులు ఎంపిక చేయటం గ్రామ పంచాయితీలో గ్రా మ సభ నిర్వహించడం జరుగుతుందని కావున ఈ సభకు సర్పంచు, ఎంపిటిసిలు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలందరు హాజరూ కావాలని ఆయన కోరారు.



మల్లికార్జున

# ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టండి - హోం మంత్రి వంగల పూడి అనితతో సాకే హరి

అనంపతురం న్యూటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో దళిత గిరిజనులపై జరుగుతున్న అత్యాచార దాడులను అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు. మంగళశారం హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను సాకే హరి కలిసి ఎస్సీ, ఎస్టీలపై అత్యాచార దాడులు చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. దౌర్జన్యపరుల చేతిలో దాడులకు గురైన పోలీస్‌స్టేషన్లఓ ఫిర్యాదు చేయడానికి పోతే ఎస్సీ, ఎస్టీలపైనే కౌంటర్ కేసులు నమోదు చేయడం చాలా బాధాకరమని తెలిపారు. అలాగే ఇప్పటికే నమోదైన, ఎస్సీ, ఎస్టీ కేసుల పట్ల నిండుగా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తూ చార్జి షీట్లు కూడా నమోదు కాక మూలన పడ్డాయన్నారు. కావున వెంటనే న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా అధికారి ప్రతినిధి పామిడి ఓబులేసు, సమతా సైనిక్ దళ్ ఆపాది హరి, ఉరుముల అదికారులు రాము, అంబేద్కర్ యువసేన దిలీప్, ఎరుకుల సంక్షేమ సంఘం యల్లప్ప, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కొర్రపాడు నాగేంద్ర, వెంకటేషు, రామాంజినేయులు, బాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



హోం మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సాకే హరి

# గ్రామపంచాయతీల కార్యదర్శుల పనితీరును పరిశీలించిన డిపిఓ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని పంచాయతీల కార్యదర్శుల పనితీరును జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు పరిశీలించారు. గత రెండు రోజుల నుండి కూడేరు మరో రెండు పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా రూరల్ పరిధిలోని ఏ.నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పనితీరుతో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, రికార్డులను మంగళవారం పరిశీలించారు. ఏ.నారా యణపురం గ్రామ పంచాయతీలో కార్యదర్శి ప్రవీణ్‌బాబు రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి వున్న అంశాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరిస్తామని పలు మార్లు చెబుతున్నా ఇంకా కొన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తుండడం సబబుకాదన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పరి శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరు. పురవీధులను శుభ్రపరిచే విధంగా పంచా యతీ కార్మికులు వుండాలన్నారు. ఎప్పుడూ ఏ గ్రామ పంచాయతీ పరిధిలోని పనితీరును పరిశీలించిన పంచాయతీలో పనితీరు నాణ్యతగా వుండేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల కార్యద ర్శులు పనిచేయాల న్నారు. పంచాయతీల పనితీరులో మెరుగైన పని విధానాన్ని అందించే కార్యదర్శులకు ఉత్తమ సేవా అవార్డులను అందచేస్తాయని ఆయన పేర్కొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజునాయుడు

# మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి సమస్యలు

కూడేరు, నవంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి కూడేరు మండల సమస్యలను టిడిపి సీనియర్ నాయకులు తె లియజేశారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు చరవాణితో విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలోని కొన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం లేక అత్యవసర సేవలకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం 108, 104 అంబులెన్స్ వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గర్భిణులు, రోగులను ఆటోలలో తరలించే పరిస్థితి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

మండలంలో చాలా మంది నిరుద్యోగులు ఉన్నారని వారి కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉంటోందని, మండల కేంద్రంలో ఏదైనా పరిశ్రమను ఏర్పాటు చేస్తే వారి కుటుంబాలకు ఉపాధి అవకాశం కల్పించినట్లు ఉంటుందని మంత్రికి విజ్ఞప్తి చేశానన్నారు. మండ లంలో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరి నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీలు, చెక్‌డ్యాంలు, అవసరమైన ఏర్పాటు చేయాలని, అర్హులైన లబ్దిదారులకు పట్టాలు, హౌసింగ్ గృహాలు మంజూరు చేయాలని, పంచాయితీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్లు తెలిపారన్నారు. ఇందుకు సానుకూలంగా ఆయన స్పందించారని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు జయప్రకాష్ గౌడ్, పరంధామ గౌడ్, జల్లిపల్లి చంద్రగౌడ్, మధుసూధన్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

## 104 సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

బుక్కరాయసముద్రం నవంబర్ 5 ప్రభాతవార్త

104 సిబ్బందికి గత 3 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం అనంతపురం 104 సిబ్బంది బుక్కరాసముద్రం వైద్యాదికారి స్వాతి లక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగ 104 సిబ్బంది మాట్లడుతూ గత 3 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నాం కుటుంబపోషణ ఇబ్బందికరంగా ఉందన్నారు.104 సిబ్బందికి వేతనాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వేతనాలు చెల్లించాలి,రాష్ట్ర ప్రభుత్వం కేవలం 50వేలరూపాయాల ఖర్చుతో నిర్వహించి ప్రజాదనం వృదాకాకుండా చూడాలన్నారు.2020 తరువాత విదుల్లో చేరిన డ్రైవర్ డి.ఈ.ఓ కు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయ్యాలని డియస్సి ద్వారా నియమితులైయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది డ్రైవర్ చంద్రశేఖర్,డీఈవో,జి.మహబూబ్‌పీరా తదితిరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు దంపతులు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 5 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని మడకశిర ఎమ్మెల్యే నివాసానికి రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనితతోపాటు విచ్చేసిన శింగనమల ఎ మ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు దంపతులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## రాష్ట్ర హోంశాఖామంత్రిని కలిసిన పుట్లూరు తేదేపా నాయకులు



మంత్రికి పుష్పగుచ్చం అందచేస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు, నవంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనితను మంగళవారం పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పగుచ్చం అందచేసి పుట్లూరు మండల సమస్యలను హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, తదితరులు వున్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన కొర్రపాడు విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బుక్కరాయసముద్రం నవంబర్ 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 3వతేఉదిన పాఠశాల క్రీడా సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీకాకుళంలో జరిగిన ఉషు క్రీడా పోటీల్లో రజతం,కాంస్యం పథకాలు సాదించిన విద్యార్థులు యశ్వంత్,ధనుష్ విద్యార్థులను పాఠశాల ప్రదానోపాధ్యాయులు భాస్కర్ నారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి,తిప్పేస్వామి,పాఠశాల సిబ్బంది పాఠశాల యాజమాన్య సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు.భవిష్యత్‌లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

## తాడిపత్రి స్వచ్ఛతకు, అభివృద్ధికి మహిళా వ్యాపారుల సహకారం చాలా అవసరం - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

తాడిపత్రి స్వచ్ఛతకు, అభివృద్ధికి మహిళా వ్యాపారుల సహకారం చాలా అవసరమని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా వ్యాపారులతో జె.సి ప్రభాకర్‌రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిని, చదువును నమ్ముకోకుండా స్వశక్తితో పట్టుదలతో పను లను నేర్చుకుని సొంతంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని అందరికి ఆదర్శ ంగా నిలుస్తున్నారన్నారు. తాడిపత్రి అభివృద్ధికి మీ సహకారం చాలా అవసర మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్ రహీం, టిడిపి కౌన్సిలర్లు, మహిళా వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## 104 సిబ్బంది డిమాండ్లను పరిష్కరించండి

తాడిపత్రిటౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త

104 సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 సిబ్బంది తాడిపత్రి వైద్యాధికారి డాక్టర్ కేశవనందన్‌కు మంగళవారం వినతి పత్రం అంద చేశారు. ఈ సందర ్భంగా 104 ఉద్యోగులు మాట్లాడుతూ తమకు 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించడం కష్టమవుతో ందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేల రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒలకు జిఒ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్ట్‌లో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 104 పైలెట్ ఓబులేసు, డిఇఒ సుధారాణి పాల్గొన్నారు.



డాక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న 104 సిబ్బంది

**CHANGE OF NAME**

I, LINGUTLA VIJAYASANTHI (old name) W/o ENDLURI SUDHEER, D.NO. 6-4-174-30, MARUTI NAGAR, ANANTAPUR, AP, PIN: 515001 Changing my name from LINGUTLA VIJAYASANTHI (old name) to ENDLURI VIJAYASANTHI (new name). Aadhaar number 946282623697 Hence forth, I am being Called as ENDLURI VIJAYASANTHI for all PURPOSES.

